'అనంత'లో ఫుట్‌బాల్ సంబురం

◆ 15 నుంచి సంతోష్ ట్రోఫీ
◆ పాల్గొననున్న నాలుగు జట్లు
◆ ఏర్పాట్లపై జాయింట్ కలెక్టర్ శివ్‌నారాయణ శర్మ సమీక్ష

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

ఇటీవలే జాతీయ స్థాయి ప్రతిష్టాత్మక క్రికెట్ టోర్నీకి అనంతపురం వేదికైన విషయం తెలిసిందే. తాజాగా ఫుట్‌బాల్ జాతీయ స్థాయి పోటీకి మరోమారు అనంతపురం వేదిక అవనుంది. ఈ మేరకు అనంతపురం నగరంలోని ఆర్డీటీ స్పోర్ట్సు కాంప్లెక్సులో ప్రతిష్టాత్మక సంతోష్ ట్రోఫీ నాలుగు రోజులపాటు జరగనుంది. ఈనెల 15 నుంచి 19వ తేదీ వరకు జరుగుతున్న ఈ టోర్నమెంట్‌లో ఆంధ్రప్రదేశ్‌తోపాటు కర్నాటక, తమిళనాడు, అండమాన్, నికోబార్ జట్లు పాల్గొంటున్నాయి. ఆంధ్రప్రదేశ్ ఫుట్‌బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగే ఈ టోర్నమెంట్‌ను విజయవంతం చేయడానికి అవసరమైన ఏర్పాట్లను జిల్లా యంత్రాంగం చేపడుతోంది. దులీప్‌ట్రోఫిని విజయవంతంగా నిర్వహించనట్లు సంతోష్ ట్రోఫీని విజయవంతం చేయడానికి అవసరమైన ఏర్పాట్లపై దృష్టి సారించింది.

తొలిసారిగా ఆంధ్రప్రదేశ్‌కు..

సంతోష్ ట్రోఫీని ఆంధ్రప్రదేశ్‌లో తొలిసారిగా నిర్వహించే అవకాశం లభించింది. 40 ఏళ్లలో ఒక్కసారి కూడా రాష్ట్రంలో ఈ టోర్నమెంట్ నిర్వహించే అవకాశం రాలేదు. అనంతపురం నగరంలోని ఆర్డీటీ స్పోర్ట్సు కాంప్లెక్సులో ఫుట్‌బాల్ గ్రౌండ్స్ అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా ఉండటంతో, మౌలిక సదుపాయాలు కూడా ఉండటంతో ఆల్‌ఇండియా ఫుట్‌బాల్ అసోసియేషన్ ఈసారి ఈ టోర్నీని ఇక్కడ నిర్వహించడానికి అనుమతినిచ్చారు. ఇది వరకు జాతీయ స్థాయి బాలికల ఫుట్‌బాల్ టోర్నీ కూడా ఇక్కడ జరిగింది. ఇప్పుడు సంతోష్ ట్రోఫికి అనంతపురం జిల్లా వేదిక కానుంది. ఈ మ్యాచ్ ప్రారంభోత్సవానికి ఆల్ ఇండియా ఫుట్‌బాల్ అసోసియేషన్ అధ్యక్షులు కళ్యాణ్ దుబే, రాష్ట్ర అధ్యక్షులు కోటగిరి శ్రీధర్‌లు హాజరవుతున్నట్టు నిర్వాహకులు తెలిపారు.

ఎక్కడా లోటు లేకుండా ఏర్పాట్లు
శివనారాయణ్ శర్మ, జాయింట్ కలెక్టర్

తొలిసారిగా రాష్ట్రంలో జరుగుతున్న సంతోష్ ట్రోఫీని విజయవంతం చేయడానికి అందరూ కృషి చేయాలని జాయింట్ కలెక్టర్ శివనారాయణ్ శర్మ తెలిపారు. టోర్నీ నిర్వహణపై బుధవారం నాడు కలెక్టరేట్‌లో అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఫుట్‌బాల్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ డేనియల్ ప్రదీప్, డీఎస్డీవో షఫి, ఆర్డీటీ ప్రతినిధులు, జిల్లా అధికారులు పాల్గొన్నారు. స్పోర్ట్సు విలేజ్ విద్యుత్ సరఫరా మొదలుకుని వైద్య సదుపాయలు తదితర అంశాలన్నింటినీ లోటు లేకుండా చర్యలు తీసుకోవాలని ఆయా శాఖల అధికారులకు జాయింట్ కలెక్టర్ సూచించారు.

ఫుట్‌బాల్ నిర్వహణపై సమీక్ష నిర్వహిస్తున్న జెసి శివనారాయణ్ శర్మ

వీడియో కాన్ఫిరెన్స్‌లో మాట్లాడుతున్న కలెక్టర్ టిఎస్.చేతన్

అపార్‌లో సమస్యలు రానీయొద్దు

కలెక్టర్ టిఎస్.చేతన్

ప్రజాశక్తి-పుట్టపర్తి అర్బన్

విద్యార్థులకు సంబంధించి అపార్ మంజూరు ప్రక్రియలో ఎలాంటి ఇబ్బందులూ లేకుండా అన్ని చర్యలూ తీసుకోవాలని కలెక్టర్ టిఎస్.చేతన్ అధికారులకు సూచించారు. అపార్ నమోదుపై బుధవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్‌తో కలిసి ఆర్డీవోలు, తహశీల్దార్లు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు, ఎంఇఒలతో వీడియో కాన్ఫిరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అపార్ నమోదును వేగవంతం చేయాలన్నారు. జిల్లాలో 2,67,082 మంది విద్యార్థులు ఉండగా ఇందులో 1,49,770 మంది విద్యార్థులకు అపార్ ప్రక్రియ పూర్తయ్యిందన్నారు. దీనిని మరింత వేగవంతం చేసి మిగిలిన 1,17,312 మంది విద్యార్థుల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలన్నారు.

పిజిఆర్ఎస్ అర్జీలను పరిష్కరించాలి

ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా ప్రజల నుంచి స్వీకరించే అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి వీలైనంత త్వరగా పరిష్కరించాలని కలెక్టర్ టిఎస్.చేతన్ అధికారులను ఆదేశించారు. అర్జీదారులు విన్నవించే సమస్యలపై సంబంధిత శాఖ అధికారులు దృష్టి సారించాలన్నారు. గ్రామసభల్లో స్వీకరించే అర్జీలను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్ చేయాలన్నారు. ఈ సమావేశంలో పుట్టపర్తి ఆర్డీవో సువర్ణ, విద్యాశాఖ అధికారి కృష్ణప్ప, డిఐఇఒ రఘునాథ్ రెడ్డి, ఎంఇఒలు జయచంద్ర, ఆనంద్ బాబు, సంపూర్ణ, డిపిఒ సమత, గ్రామ వార్డు సచివాలయ నోడల్ అధికారి సుధాకర్ రెడ్డి పాల్గొన్నారు.

లక్ష్యాలను అధిగమించాలి

నిర్దేశించిన లక్ష్యాలను అధిగమించాలని కలెక్టర్ టిఎస్.చేతన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం స్థానిక కలెక్టరేట్ పిజిఆర్ఎస్ సమావేశ మందిరంలో డ్వామా, పంచాయతీరాజ్ శాఖ ఎస్ఈ, డిఈలు, ఎఈవోలు, డ్వామా ఏపీడీలు, పట్టు పరిశ్రమ, పశుసంవర్ధక శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డ్వామా పీడీ విజయేంద్రప్రసాద్, పంచాయతీరాజ్ శాఖ ఎస్ఈ మురళీకృష్ణ, పట్టు పరిశ్రమ శాఖ జెడి పద్మావతి, పశుసంవర్ధక శాఖ జెడి శుభదాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ డీఈలు క్షేత్రస్థాయిలో అభివద్ధి పనులను ఎప్పటికప్పుడు పరిశీలన చేయాలన్నారు. పుట్టపర్తి, ఆమడగూరు, నల్లమాడ మండలాల్లో వెండర్ ఖరారు పనుల పురోగతిని మెరుగుపరచాలన్నారు. బిటి రోడ్లు మంజూరైన పనులన్నీ పూర్తి చేయాలన్నారు.

ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఆహ్వానపత్రిక అందజేస్తున్న సత్యసాయి ట్రస్టీ రత్నాకర్

సత్యసాయి జయంతి వేడుకలకు ముఖ్యమంత్రికి ఆహ్వానం

ప్రజాశక్తి - పుట్టపర్తి రూరల్

ఈనెల 18 నుండి ప్రారంభం కానున్న శ్రీ సత్య సాయి బాబా 99వ జయంతి ఉత్సవాలకు రావాలని సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ చైర్మన్ రత్నాకర్ ముఖ్యమంత్రిని ఆహ్వానించారు. ఈ మేరకు ఆయన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడును బుధవారం కలిసి సత్యసాయి జయంతి ఉత్సవాలకు రావాలని ఆహ్వానించారు. ఈ వేడుకలకు ప్రత్యేకంగా ప్రభుత్వం తరపున హాజరుకావాలని సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ సభ్యులు ఆర్జే రత్నాకర్ , రాష్ట్ర వైద్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్, స్థానిక ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ,మాజీ ఎమ్మెల్యే పల్లె రఘునాథ్ రెడ్డి కలిసి ఆహ్వానించారు. స్పందించిన ముఖ్యమంత్రి తప్పకుండా హాజరవుతానని హామీ ఇచ్చారు. ప్రభుత్వం తరపున తగిన ఏర్పాట్లు చేసే విధంగా జిల్లా యంత్రాంగంతో మాట్లాడి చర్యలు తీసుకుంటానని సత్యసాయి ట్రస్ట్ సభ్యులు రత్నాకర్‌కు ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. అనంతరం మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి నారా లోకేష్ ను కలిసి సత్య సాయి బాబా జన్మదిన వేడుకలు హాజరుకావాలని స్థానిక ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ సభ్యులు ఆర్జే రత్నాకర్ కోరారు. అంతేకాక సత్యసాయి నూరవ జన్మదిన వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించాలని రాష్ట్రవ్యాప్తంగా ఒక పండుగ నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రిని కోరగా అందుకు సానుకూలంగా స్పందించారని నాయకులు తెలిపారు.

పట్టాలు ఇవ్వకపోతే ఆందోళనలు ఉధృతం

తహశీల్దార్ కార్యాలయం ముందు ఆందోళనలో సిపిఎం నాయకులు, బాధితులు

వృకాసం జిల్లా అధ్యక్షులు ఫిరంగి ప్రవీణ్ కుమార్

ప్రజాశక్తి-హిందూపురం

హిందూపురం రూరల్ మండల పరిధిలోనికొల్లకుంట సమీపంలో పేదలు గుడిసెలు వేసుకున్న స్థలంలోనే అర్హులందరికీ ఇళ్లపట్టాలను మంజూరు చేయాలని, లేని పక్షంలో పేదలతో కలిసి పెద్ద ఎత్తున పోరాటాలను చేపడుతామని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఫిరంగి ప్రవీణ్ కుమార్ హెచ్చరించారు. పేదలకు ఇళ్ల పట్టాలను మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ సిపిఎం ఆధ్వర్యంలో చేపట్టిన ఆందోళన బుధవారానికి మూడవ రోజుకు చేరింది. బుధవారం జరిగిన ఆందోళనలో సిపిఎం నాయకులతో పాటు వ్యవసాయ కార్మిక సంఘం, ఎస్ఎఫ్ఐ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణ వ్యాప్తంగా సొంత ఇల్లు లేని నిరుపేదలు ఇంటి స్థలం కేటాయించాలని సచివాలయంతో పాటు మున్సిపల్, రెవిన్యూ కార్యాలయాల చుట్టూ తిరిగామన్నారు. ఏ ఒక్కరు స్పందించక పోవడంతో గతంలో కొల్లకుంట వద్ద ప్రభుత్వం సాగు పట్టా ఇచ్చిన భూమిలో పేదలు గుడిసెలను వేసుకుని జీవనం చేస్తున్నారు. సాగు పట్టాదారులు సైతం పేదలకు ఇవ్వడానికి సహకరించారన్నారు. అయితే కొంత మంది ఆ స్థలంపై కన్నేశారన్నారు. రెవిన్యూ, పోలీసులతో కుమ్మక్కై ఆ స్థలాన్ని దక్కించుకోవాలని కుట్ర పన్నారన్నారు. ఎవరికి ఏలాంటి నోటీసులు ఇవ్వకుండా అర్ధ రాత్రి పోలీసులు జెసిబిలను పెట్టి ఎలా కూల్చుతారని ప్రశ్నించారు. దీనిపై సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ చేసి, నిర్లక్ష్యంగా వ్యవహరించిన పోలీస్ అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దీంతో పాటు అక్కడ గుడిసెలను వేసుకున్నా వారందరికి పట్టాలను మంజూరు చేయడంతో పాటు గృహ నిర్మాణ పథకం ద్వారా ఇళ్లను మంజూరు చేయాలన్నారు. ఇంటి పట్టా మంజూరు చేసే వరకు సిపిఎం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోరాటాలను చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు రమణ, రాజప్ప, రాము, రామకృష్ణ, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు బాబావాలి, ఇండ్ల స్థలాల పోరాట కమిటీ నాయకులు జ్యోతమ్మ, లక్ష్మీదేవి, అమ్మ సరస్వతి, నర్సింతాజ్, ఆయేషాతో పాటు పెద్ద ఎత్తున లబ్దిదారులు పాల్గొన్నారు.

బూదిలి ఉన్నత పాఠశాలకు పూర్వపు పేరు కొనసాగిస్తూ ఉత్తర్వులు

ప్రజాశక్తి - గోరంట్ల

మండలంలోని బూదిలి గ్రామంలో ఉన్న ఉన్నత పాఠశాలకు పూర్వం ఉన్న శ్రీశైలనిడిమామిడి జగద్గురు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలగా పేరును కొనసాగించాలని జిల్లా విద్యాధికారి కిష్టప్ప నుండి ఉత్తర్వులు అందినట్లు మండల విద్యాధికారి గోపాల్ తెలిపారు జిల్లా పరిషత్ ఉన్న పాఠశాలగా 2019 నుండి 2024 వరకు ఎలాంటి అధికారికంగా ఉత్తర్వులు లేకున్నా ప్రధానోపాధ్యాయులు పాఠశాల పేరు మార్చారు ఈ విషయంపై బసవేశ్వర సేవా సంఘం సభ్యులు బూదిలి ఉన్నత పాఠశాలకు శ్రీశైల నిడిమామిడి జగద్గురు ఉన్న పాత పేరుని కొనసాగించాలని జిల్లా విద్యాధికారులకు ఫిర్యాదు చేశారు. దీంతో పాఠశాలకు పూర్వం ఉన్న పాత పేరుని కొనసాగించాలని విద్యాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు.

'ప్రొటోకాల్'పై సర్పంచి ఆగ్రహం

ప్రజాశక్తి - గోరంట్ల రూరల్

స్థానిక ఎంపిడిఒ నరేంద్రకుమార్ ప్రోటాకాల్ పాటించడం లేదని మండలంలోని మలసముద్రం సర్పంచి సువర్ణఅశ్వర్థరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో బుధవారం ఎంపిడిఒ నరేంద్ర కుమార్ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీల అభివృద్ధిపై జరిగిన శిక్షణా తరగతులకార్యక్రమంలో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలో ప్రోటో కాల్ ప్రకారం హిందూపురం పార్లమెంట్ సభ్యులు బీకే పార్థసారధి ఫొటో లేకపోవటంతో మలసముద్రం సర్పంచి అభ్యంతరం వ్యక్తం చేశారు. ఎంపీ ఫొటో లేకుండా కార్యక్రమం ఎలా నిర్వహిస్తారని ప్రశ్నించారు. స్పందించిన ఎంపిడిఒ ఇలాంటివి పునరావృతం కాకుండా చూస్తామని సర్దిచెప్పారు.

పోక్సో చట్టంపై విద్యార్థులకు అవగాహన

ప్రజాశక్తి - తనకల్లు

మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు పోక్సో చట్టంపై బుధవారం అవగాహన కల్పించారు. తనకల్లు ఎస్ఐ గోపీ ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ

నిరాదరణతో రోడ్డున పడ్డ వృద్ధురాలు

వృద్ధురాలిని కుటుంబసభ్యులకు అప్పగిస్తున్న దృశ్యం

న్యాయస్థానం చొరవతో కుటుంబం చెంతకు

ప్రజాశక్తి - కదిరి టౌన్

తన బిడ్డల కోసం రాత్రింబవళ్లు కష్టపడి వారిని చదివించి ఉన్నత శిఖరాలకు చేరుకునేందుకు పరితపించే తల్లి వృద్ధాప్యంలో పట్టెడన్నం, ఉండటానికి కాసింత జాగా కోసం పరితపించిన దుస్థితి. పోలీసులు, న్యాయస్థానం చొరవతో ఆ వృద్ధురాలు తిరిగి కుటుంబం చెంతకు చేరింది. అందుకు సంబందించిన వివరాలు... శ్రీ సత్య సాయి జిల్లా కొత్తచెరువు మండలం కడపగానిపల్లికి చెందిన వృద్ధురాలిని సోమందేపల్లి బస్టాండ్ వద్ద ఈ నెల 9న కన్న కొడుకు వదిలేసి వెళ్లాడు. సోమందేపల్లి బస్టాండ్‌లో బిక్కు బిక్కుమంటూ ఉన్న వృద్ధురాలు 75 ఏళ్ల భూక్య లక్ష్మీబాయిని ఆటో డ్రైవర్ హరి గమనించి పోలీసులకు సమాచారం అందించారు. దీంతో సోమందేపల్లి ఎస్ఐ రమేష్ బాబు స్పందించి ఆ వృద్ధురాలిని అమడుగురు మండల కేంద్రంలో నిర్వహిస్తున్న శ్రీ మాతశ్రీ వద్ధాశ్రమంలో ఆశ్రయం కల్పించారు. ఈ అంశం సోషల్‌మీడియాలో వైరల్ అయింది. దీంతో వృద్ధురాలి కుమారుడు గణపతినాయక్, కోడలు వరలక్ష్మిబాయి, కూతురు ప్రమీలబాయి, అల్లుడు శ్రీనివాసనాయక్ తదితరులు వృద్ధాశ్రమానికి వెళ్లి లక్ష్మీబాయిని తమ ఇంటికి తీసుకు వెళ్లడానికి ప్రయత్నాలు చేశారు. అయితే ఈ విషయాన్ని వృద్ధాశ్రమ నిర్వాహకురాలు అరుణ జ్యోతి కదిరి న్యాయాధికారి, మండల న్యాయ అధికార సేవా సంస్థ చైర్మన్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ మేరకు బుధవారం అమడగూరు ఎస్ఐ వెంకట్ నారాయణ, వృద్ధాశ్రమ నిర్వాహకులు అరుణ జ్యోతి కలసి న్యాయమూర్తి జయలక్ష్మి ఎదుట వృద్ధురాలిని హాజరు పరిచారు. ఈ సందర్భగా న్యాయమూర్తి వృద్ధురాలి కుటుంబ సభ్యులను తీవ్రంగా మందలించారు. 'నలుగురు పిల్లలు తల్లిని చూడలేరా.. బస్టాండ్‌లో వదిలిపోతారా.. మానవత్వం లేదా..' అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. వృద్ధురాలిని బాగా చూసుకుంటామని కుటుంబసభ్యులు ఆమోదపత్రాన్ని ఇచ్చిన తర్వాత ఆమెను వారికి అప్పగించారు.

నేటి నుంచి గ్రంథాలయ వారోత్సవాలు

ప్రజాశక్తి - లేపాక్షి

57వ జాతీయ గ్రాంథాలయ వారోత్సవాలు గురువారం నుంచి ఈనెల 20 వరకు నిర్వహిస్తున్నట్లు గ్రంథాలయ అధికారి జయసింహ రాజు కోరారు. విద్యార్థులు, గ్రంథాలయ పాఠకులు, మండల ప్రజలు ఈ వారోత్సవాలను జయప్రదం చేయాలని కోరారు.

బత్తలపల్లి : 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు గురువారం నుంచి ఈనెల 20వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు గ్రంథాలయ అధికారిణి రాజేశ్వరి పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్రమైన బత్తలపల్లిలోని శాఖా గ్రంథాలయంలో గ్రంథాలయ వారోత్సవాల పోస్టర్లను విడుదల చేశారు. ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున విద్యార్థులు పాఠకులు,ప్రజలు హాజరై విజయవంతం చేయాలని ఆమె పిలుపునిచ్చారు.

రొద్దం : 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను గురువారం నుంచి నిర్వహిస్తున్నట్లు గ్రంథాలయ అధికారి నాగరాజు తెలిపారు. ఈ మేరకు ఆయన రొద్దంలోని టీచ్ హై స్కూల్‌లోకరస్పాండెంట్ తిమ్మారెడ్డితో కలసి గ్రంథాలయ వారోత్సవాలకు సంబందించిన పోస్టర్లను విడుదల చేశారు.

గాండ్లపెంట : 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను గురువారం నుంచి ఈనెల 20 వరకు నిర్వహిస్తున్నట్లు గ్రంథాలయ అధికారిణి తెలిపారు. ఈ వారోత్సవాల్లో విద్యార్థులు, పాఠకులు, ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

మద్యం మత్తులో 'అయ్యవారు'

ఈ టీచర్ మాకొద్దంటున్న విద్యార్థుల తల్లిదండ్రులు

ప్రజాశక్తి పుట్టపర్తి క్రైమ్

పుట్టపర్తి మున్సిపాలిటీ పరిధిలోని 18 వ వార్డు బడేనాయక్ తండలో ఉన్న మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు శంకర్ నిత్యం మద్యం మత్తులో పాఠశాలకు వస్తున్నారని విద్యార్థుల తల్లిదండ్రులు వాపోతున్నారు. ఆయన నిర్వాకానికి విసిగిన విద్యార్థుల తల్లిదండ్రులు, ఆ పాఠశాల కమిటీ అధ్యక్షురాలు ఆర్.ఉమాదేవి బాయ్ బుధవారం నిరసన వ్యక్తం చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ గత కొంతకాలంగా ఉపాధ్యాయుడు శంకర్ మద్యం మత్తులో పాఠశాలకు వస్తున్నాడన్నారు. ప్రతినెల 1వ తేదీ నుంచి 5వ తారీఖు వరకు పాఠశాలకు గైర్హాజరవుతున్నారని ఆరోపించారు. పాఠశాల సమీపంలోనే తన నివాసం ఉండడంతో ఫేస్ యాప్ ద్వారా హాజరు నమోదు చేస్తున్నాడన్నారు. ఇలాంటి ఉపాధ్యాయులు వల్ల విద్యార్థుల జీవితం నాశనం అవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ఉపాధ్యాయుడిపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈసందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ తమ టీచర్ మద్యం తాగి వచ్చి పాఠశాలలో నిద్రిస్తాడని చెప్పారు. అలాగే ప్రతి ఒక్కరికి ఐదు రూపాయలు చొప్పున డబ్బులు ఇచ్చి ఎవరైనా వచ్చి అడిగితే తాను లేడని మీటింగుకు వెళ్లాడని చెప్పమంటున్నాడని అన్నారు. ఈ విషయంపై ఎంఇఒ ఖాదర్ వలీని వివరణ కోరగా ఉపాధ్యాయుడు శంకర్ నాయక్ పై ఇదివరకే ఆరోపణలు వచ్చాయని దీంతో నివేదికలు సిద్ధం చేసి డిఇఒకు రిపోర్ట్ పంపామన్నారు. ఇప్పుడు మరోసారి ఆరోపణలు రావడంతో రెండవసారి రిపోర్ట్ పంపుతున్నామన్నారు.

ఉపాధ్యాయుడు శంకర్ గురించి చెబుతున్న విద్యార్థులు

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ప్రజాశక్తి - రొద్దం

మండలంలోని పెద్దమంతురు సబ్ స్టేషన్ పరిధిలోని పలు గ్రామాలకు గురువారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఎఇ శ్రీనివాస్ మూర్తి తెలిపారు. మండలంలోని పెద్దమంతురు, కలిపి, నల్లూరు, దందేపల్లి, కె.మరవపల్లి, చోలెమర్రి గ్రామాలకు సరఫరా అయ్యే ఫీడర్‌లో అత్యవసర మరమ్మతుల కారణంగా విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందన్నారు. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు అంతరాయం ఉంటుందని వినియోగదారులు సహకరించాలని కోరారు.

విద్యార్థుల అల్పాహారం కోసం విరాళం

ప్రజాశక్తి - ధర్మవరం రూరల్

పట్టణంలోని సంజయ్ నగర్ బాలికల హైస్కూల్‌లో సాయంత్రం నాలుగు గంటల నుంచి ఏడు గంటల వరకు పదవతరగతి విద్యార్థులకు నిర్వహిస్తున్న ప్రత్యేక తరగతుల సందర్భంగా వారికి ఇచ్చే అల్పాహారానికి కొంతమంది దాతలు బుధవారం విరాళం అందజేశారు. దాతలు బాబావాలి, హరీష్ ,పార్థ, శివప్రసాద్, చౌడయ్య ,హేమ రాజ్, వెంకటనారాయణ , శివ రూ.10,500లను ప్రధానోపాధ్యాయులు ఉమాపతికి అందజేశారు.

బాధితులకు పరామర్శ

ప్రజాశక్తి - రొద్దం

మండలంలోని సుబ్బారాయప్ప కొట్టాల వద్ద రెండు రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో గాయపడిన రొద్దకాంపల్లి గ్రామానికి చెందిన నాగప్పను టిడిపి జిల్లా అధికార ప్రతినిధి నరసింహులు పరామర్శించారు. బత్తలపల్లి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న నాగప్పను నరసింహులు బుధవారం పరామర్శించారు. ఈ కార్యక్రమంలో రొద్దకాంపల్లి నాగరాజు, శంకరప్ప, మద్దిలేటి పాల్గొన్నారు.

తహశీల్దార్‌కు సన్మానం

ప్రజాశక్తి - మడకశిర

నియోజకవర్గ పరిధిలోని రొళ్ల తహశీల్దార్‌గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన షేక్షావలిని మండలంలోని నాయకులు అధికారులు బుధవారం సన్మానించారు. కర్నాటక రాష్ట్రం మధుగిరి తాలూకాలో పనిచేస్తున్న పంచాయతీ కార్యదర్శి గౌడప్ప, న్యాయవాది ఉమేష్ ఆధ్వర్యంలో షేక్షావలిని సన్మానించారు.

ఆలయ నిర్మాణానికి విరాళం

తలుపుల : మండల పరిధిలోని గుండువారిపల్లి పంచాయతీలో నూతనంగా నిర్మిస్తున్న షిరిడి సాయిబాబా ఆలయ నిర్మాణానికి వేపమానిపేట మాజీ సర్పంచి పురుషోత్తమ రెడ్డి విరాళం అందజేశారు. ఈ మేరకు ఆయన బుధవారం తనవంతు సాయంగా కమిటీ సభ్యులకు రూ. 20 వేలు అందజేశారు.

చేపల పెంపకానికి చెరువు వేలం

లేపాక్షి : మండలం మైదుగోళం గ్రామ పంచాయతీలోని చెరువులో చేపల పెంపకానికి గురువారం వేలంపాటను నిర్వహిస్తున్నట్లు ఈవోఆర్డీ ఆనంద్ కుమార్, పంచాయతీ కార్యదర్శి నాగరాజు తెలిపారు. ఆసక్తి గలవారు ధరావత్తు సొమ్ము 5వేల రూపాయలు చెల్లించి వేలంలో పాల్గొనవచ్చుని చెప్పారు.

పొలం పిలుస్తోంది

బత్తలపల్లి : తాడిమర్రి మండలంలో నిడిగల్లు గ్రామంలో వ్యవసాయ అధికారులు బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ధర్మవరం సహాయ వ్యవసాయ సంచాలకులు కృష్ణయ్య మాట్లాడుతూ వాతావరణ ప్రభావం వలన కంది పంటను ఆశించే తెగుళ్ల నివారణకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారిణి రమాదేవి, రైతు సేవా సిబ్బంది ఓబుళమ్మ, శివప్రకాష్, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

BEFORE THE CHAIRMAN MOTOR ACCIDENTS CLAIMS TRIBUNAL CUM IIIrd ADDL. DISTRICT JUDGE TIRUPATI
M VOP NO. 178/2022

K. Latha and others ...**Petitioners**
Vs
Minchala Malikarjuna and others
...**Respondants**

NOTICE TO THE RESPONDENT NO.2

Pasupuleti Sandeep Kumar S/o. P.Mallikarjuna Rao, D.No.14-166-12, Saidapuram, Kadiri, Ananthapuram Dist.,

Please take notice that the petitioners filed the above petition claiming compensations due to motor accident and case is posted to 25.11.2024 for your appearance. You shall appear on that day at 10:30am above said court, failing which the case will be decided in your absence.

R. VENKATADRI,
Advocate Tirupati
9949401115

IN THE COURT OF THE JUNIOR CIVIL JUDGE, MADAKASIRA
O.S.NO.257/2022

Between :
Gattlu Thippeswamy ...**Plaintiff**
And
1. D.Ramanna
2. D.Chikkanna ...**Defendants**

SUMMONS TO DEFENDANTS

TO,
1.D.Ramanna, aged about 61 years.
2.D.Chikkanna, aged about 57 years
Defendants No. 1 and 2 are the sons of D.Doddaiah, Hindu, Cultivation, R/at D.No.3-5, Devagaanapalli Village, H/o.Thammadepalli, Amarapuram Mandal, Sri Sathya Sai District, A.P, Mob No 9030467904

My client **Gattlu Thippeswamy,** S/o.Late G.Hanumantharayappa filed a civil suit vide bearing **O.S.No.257/2023** against you for permanent injunction in respect of plaint schedule property before the Hon'ble Junior Civil Judge Court, Madakasira. The aforesaid case stands posted to **20-11-2024** for your appearance. Hence, you hereby requested to appear before the Hon'ble court on **20-11-2024 at 10:30 AM** either in person or through counsel to put forth your defense, if any. If you fail to appear before the Hon'ble court, the matter will be decided exparte, basing on the material available on record

(By order of the court)
H.S.NARAYANA GOWD,
ADVOCATE, MADAKASIRA

మినీ అంగన్వాడీ సెంటర్లను

మెయిన్ సెంటర్లుగా మార్పు చేస్తూ జీవో ఇవ్వాలి

సిఐటియు జిల్లా కార్యదర్శి రమేష్

విలేకరుల సమావేశంలో పాల్గొన్న నాయకులు

ప్రజాశక్తి -పెనుకొండ టౌన్

అంగన్వాడీ మినీ సెంటర్లను మెయిన్ సెంటర్లుగా మార్పు చేస్తూ జీవో ఇవ్వాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి రమేష్ డిమాండ్ చేశారు. బుధవారం పట్టణంలోని సీఐటీయూ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సత్యసాయి జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద 16న జరిగే ధర్నాను జయప్రదం చేయాలని కోరారు. రాష్ట్ర వ్యాప్తంగా 8637 సెంటర్లో మినీ వర్కర్స్ పనిచేస్తున్నారని చెప్పారు. మొదట్లో మినీ వర్కర్ కు లబ్ధిదారులకు ఆహారం అందిస్తే చాలని నియమించారని నేడు మెయిన్ అంగన్వాడీ సెంటర్లో వర్కర్లు హెల్పర్స్ చేసే పనులు మినీ వర్కర్స్ తో చేస్తున్నారని అనానరు. మినీ సెంటర్లను మెయిన్ సెంటర్లుగా మార్చాలని మూడు సంవత్సరాలుగా వివిధ రూపాల్లో పోరాటాలు చేస్తూనే ఉన్నారన్నారు. సర్వేలు చేయించి మినీ సెంటర్లో మెయిన్ సెంటర్లో మారుస్తామని అనేకసార్లు అధికారులు హామీ ఇచ్చినా ఫైలు ముందుకు కదలడం లేదని విమర్శించారు. సమ్మె సందర్భంగా ఇచ్చిన డిమాండ్లు అమలు చేస్తామని కూటమి నేతలు హామీలు ఇచ్చారని,ప్రభుత్వం ఏర్పడి 5 నెలలు పూర్తయినా పట్టించుకోలేదని విమర్శించారు. 42 రోజులు సమ్మె సందర్భంగా ఇచ్చిన మినిట్స్ కాపీ అమలు చేయాలని అనేకమార్లు మంత్రులు, ఎమ్మెల్యేలకు, అధికారులకు, ముఖ్యమంత్రికి వినతిపత్రాలు ఇచ్చిన ఫలితం లేదన్నారు.ఈ నేపథ్యంలో అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు సందర్భంగా మినీ అంగన్వాడీ సెంటర్లను మెయిన్ సెంటర్లుగా మార్చుతూ వెంటనే జీవో ఇవ్వాలని తదితర సమస్యలు పరిష్కారం కోసం ఈనెల 16న సత్యసాయి జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద నిర్వహించే ధర్నాను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ బాబావలి, అంగన్వాడి వర్కర్స్ యూనియన్ ప్రాజెక్ట్ కార్యదర్శి బావమ్మ, సెక్టర్ లీడర్లు సావిత్రమ్మ, లక్ష్మీదేవి తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి కరాటే పోటీలకు కదిరి విద్యార్థులు

ప్రజాశక్తి - కదిరి టౌన్.

ప్రతిభా విద్యార్థులతో ఉపాధ్యాయులు

హిందూపురం మండలం ముదిరెడ్డి పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి కరాటే పోటీల్లో కదిరి విద్యార్థులు ప్రతిభ కనపర్చి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు మాస్టర్ షాకీర్ తెలిపారు. శ్రీ శాంతినికేతన్ పాఠశాలలో చదువుతున్న మహమ్మద్ కైఫ్ బంగారు పతకాన్ని, సెయింట్ థామస్ పాఠశాలలో చదువుతున్న లవన్ కుమార్ బంగారు పతకాన్ని, నారాయణ పాఠశాలలో చదువుతున్న జశ్విత కాంస్య పతకాన్ని, నల్లచెరువు మోడల్ స్కూల్ లో చదువుతున్న సుష్మిత కాంస్య పతకాన్ని సాధించారన్నారు. ఈ పోటీలలో బంగారు పతకం సాధించిన విద్యార్థులు రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొంటారని కరాటే మాస్టర్ షాకీర్ తెలియజేశారు. పతకాలు సాధించిన విద్యార్థులను ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, వారి తల్లితండ్రులు అభినందించారు.

జిల్లా స్థాయి క్రీడల్లో బుక్కపట్నం విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి - బుక్కపట్నం

ప్రతిభా విద్యార్థులతో ఉపాధ్యాయులు

జిల్లా స్థాయి క్రీడలలో బుక్కపట్నం విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయికి ఎంపికవుతూ తమ ప్రత్యేకతను నిరూపించుకుంటున్నారు. మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాల చెందిన పదవ తరగతి విద్యార్థులు లోకేష్, ప్రతాప్ అండర్ 19 హాకీ విభాగంలో జిల్లాస్థాయిలో ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు. ఎంపికైన విద్యార్థులు ఈనెల 16వ తేదీ నుంచి 18 వరకు కాకినాడలో జరుగు రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొంటారని పీడీ నాగరాజు తెలిపారు.

ప్రజా వ్యతిరేక విధానాలపై సిపిఎం ప్రజాపోరు

కదిరిలో కరపత్రాలు పంపిణీ చేస్తున్న నాయకులు

ప్రజాశక్తి - కదిరి టౌన్

ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలకు నిరసనగా సిపిఎం ఈనెల 8 నుండి 14 వరకు చేపట్టిన ప్రజాపోరు కార్యక్రమంలో భాగంగా బుధవారం నల్లగుట్ట వీధి కమిటీ ఆధ్వర్యంలో 32, 33, వార్డులలో పార్టీ నాయకులు ఇంటింటికి తిరిగి కరపత్రాలను పంపిణీ చేశారు. ప్రజా వ్యతిరేక విధానాల గురించి ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా నాయకులు జగన్మోహన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అధికారం చేపట్టి ఐదు నెలలు అయినా ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని అన్నారు. అధిక ధరలు, నిరుద్యోగం, మహిళలు, పిల్లలు, దళితులపై అత్యాచారాలు, విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ, ఉచిత ఇసుక, విద్యుత్ ఛార్జీల భారం గురించి ప్రజలకు వివరించారు. ప్రజాపోరు లో భాగంగా ఈనెల 14వ తేదీన మండల కార్యాలయం వద్ద చేపట్టే ధర్నాలో ప్రజలందరూ పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు జగన్, ఫాజిల్, కృష్ణానాయక్, బబ్లూ, జయశ్రీ, తదితరులు పాల్గొన్నారు.

నల్లచెరువు : సిపిఎం చేపట్టిన ప్రజాపోరులో భాగంగా ఈనెల 14వ తేదీన కలెక్టర్ కార్యాలయం వద్ద, మండల కార్యాలయాల వద్ద నిర్వహించే ధర్నాలను విజయవంతం చేయాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు,మండల కార్యదర్శి రామకృష్ణ కోరారు. బుధవారం స్థానిక సిపిఎం కార్యాలయంలో ప్రజా పోరు కరపత్రాలను విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ధరల అదుపునకు అన్ని చర్యలు తీసుకోవాలని కోరారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే విద్యుత్ చార్జీలను పెంచబోమని చెప్పి అధికారంలోకి వచ్చిన నాలుగు నెలల్లోనే మాట మార్చి నేడు ప్రజలపై వేల కోట్ల రూపాయలను ఇంధన సర్దుబాటు చార్జీల పేరుతో భారం వేయడం అన్యాయమన్నారు.

హెచ్ఎన్ఎస్ఎస్‌కు రూ. 822 కోట్లు కేటాయింపు హర్షణీయం

ప్రజాశక్తి - మడకశిర

హంద్రీనీవా సుజల స్రవంతి ప్రాజెక్టుకు రాష్ట్ర ప్రభుత్వం రూ. 822 కోట్లు కేటాయించడం హర్షణీయమని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస్ మూర్తి అన్నారు. ఈ మేరకు ఆయన బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉమ్మడి అనంతపురం జిల్లా జీవనాడి అయిన హంద్రీనీవా సుజల స్రవంతి ప్రాజెక్టుకు ఈ ఏడాది బడ్జెట్లో రూ.822 కోట్లు కేటాయించడాన్ని స్వాగతిస్తున్నామన్నారు. కరువు జిల్లా రైతాంగం తరఫున ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్‌కి కృతజ్ఞతలు చెబుతున్నామన్నారు. 2023- 24 బడ్జెట్ లో హంద్రీనీవా పనులకు జగన్ ప్రభుత్వం కేవలం రూ. 122 కోట్లు మాత్రమే కేటాయించారని విమర్శించారు. 2019-24 లో జగన్ ప్రభుత్వం రాష్ట్రంలో సాగునీటి రంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేసిందన్నారు. హంద్రీనీవా ప్రధాన కాలువ వెడల్పు చేసి, కాంక్రీట్ లైనింగ్ వేసి డిస్ట్రిబ్యూటరీలను నిర్మిస్తే ఉమ్మడి జిల్లాలో 3.45 లక్షల ఎకరాలకు సాగునీరు అందుతుందన్నారు. వీలైనంత త్వరగా హంద్రీనీవా ప్రాజెక్టును పూర్తి చేసి కరువు జిల్లాను సుభిక్షం చేయాలని ముఖ్యమంత్రిని కోరుతున్నామన్నారు.

ఇచ్చిన హామీలు నెరవేరుస్తాం : ఎంపీ

ప్రజాశక్తి-సోమందేపల్లి

ఇచ్చిన హామీలు నెరవేర్చుతామని ఎంపీ పార్థసారధి పేర్కొన్నారు. మండల కేంద్రంలోని అక్కమ్మ కొండ సమీపంలో నూతనంగా నిర్మించిన శ్రీ హరహర అయ్యప్ప స్వామి దేవస్థానం ప్రతిష్ఠ కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎంపీ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సమీపంలోని సగర, ఉప్పర కులస్తులకు కళ్యాణ మండపానికి కేటాయించిన స్థలాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇచ్చిన హామీ మేరకు హిందూపురం రోడ్డు నుండి అక్కమ్మ గార్ల కొండ వరకు సిమెంట్ రోడ్డు వరకు 10 లక్షల రూపాయలు, ఉప్పర సగర కులస్తుల కళ్యాణ మండపం నిర్మాణం కోసం రెండు విడుతలుగా 80 లక్షల రూపాయలు కేటాయించడం జరిగిందని చెప్పారు. అదేవిధంగా బోయ, బలిజ, వడ్డెర్ల, ముస్లిం మైనార్టీలకు ఇచ్చిన హామీ మేరకు వారి అభివృద్ధి కోసం స్థలాలు కేటాయించి నిర్మాణల కోసం ప్రభుత్వం తరఫున నిధులు మంజూరు చేయిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ బాబయ్య, సంజీవరెడ్డి, గుట్టే గోవిందు, అజంతా, హరికృష్ణ, గోపాల్ యాదవ్, నారాయణ, శరత్, అశ్వర్థ, జనసేన గంగాధర్, గోరంట్ల శీన పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధిలో ప్రజాప్రతినిధులదే కీలకపాత్ర

శిక్షణ కార్యక్రమంలో రొద్దం అధికారులు, నాయకులు

ప్రజాశక్తి - బత్తలపల్లి

గ్రామాల అభివృద్ధి ప్రజా ప్రతినిధులు,అధికారులు సమన్వయంతోనే సాధ్యమవుతుందని ఎంపీపీ బగ్గిరి త్రివేణి, ఎంపీడీవో నరసింహనాయుడు పేర్కొన్నారు.బుధవారం బత్తలపల్లి ఎంపీడీవో కార్యాలయంలో పంచాయతీల అభివృద్ధి ప్రణాళికపై నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమం రెండవ రోజు బుధవారం నిర్వహించారు. సర్పంచులు, జడ్పిటిసి,ఎంపీటీసీలు, పంచాయతీ కార్యదర్శులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కార్యాలయ ఏవో శ్రీనివాసులు, ఈవోఆర్డీ క్రిష్టప్ప, వివిధ శాఖల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

రొద్దం : గ్రామ పంచాయతీల అభివృద్ధికి ప్రణాళిక తయారీపై రెండు రోజులుగా నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమం బుధవారం ముగిసింది. స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో నిర్వహించిన ఈ సమావేశంలో గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక మీద శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ రామ్‌కుమార్, ఇఒఆర్‌డి గోవిందప్ప, పంచాయతీ కార్యదర్శులు ముత్యాలనాయుడు, రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

లేపాక్షి : గ్రామ పంచాయతీల అభివృద్ధికి సమగ్ర ప్రణాళికలు తయారు చేసే విషయంపై స్థానిక ఉర్దూ పాఠశాలలో రెండోరోజు శిక్షణ కార్యక్రమం బుధవారం నిర్వహించారు. రెండవ రోజు ఎంపీటీసీలు సర్పంచులు పంచాయతీ కార్యదర్శులకు నిర్వహించిన శిక్షణా కార్యక్రమంలో ఎంపీడీవో నరసింహ మూర్తి పంచాయతీల అభివృద్ధి కొరకు సమగ్రమైన ప్రణాళికలు తయారు చేసే విషయంలో సర్పంచుల, ఎంపిటిసిల, పంచాయతీ కార్యదర్శుల పాత్ర గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఈవోఆర్డీ ఆనంద్ కుమార్, పంచాయతీ కార్యదర్శులు, వివిధ పంచాయతీల సర్పంచులు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

ముదిగుబ్బ : పంచాయతీల అభివృద్ధి ప్రణాళికలపై స్థానిక ఎంపీడీవోకార్యాలయం లో ఎంపీడీఓ విజయ భాస్కర్ ఆధ్వర్యంలో బుధవారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గొడ్డుమర్రి ఆదినారాయణ యాదవ్, వైస్ ఎంపీపీ వెంకటరెడ్డి, పంచాయతీ సెక్రటరీ మంజులదేవి, పంచాయతీ సెక్రటరీలు, ఎంపీటీసీలు, సర్పంచులులు తదితరులు పాల్గొన్నారు.

నిషేధిత ప్రాంతాల్లో పొగాకు విక్రయాలు నిర్వహించొద్దు

ప్రజాశక్తి - పుట్టపర్తి రూరల్

దుకాణదారుడికి అవగాహన కల్పిస్తున్న దృశ్యం

విద్యా సంస్థలకు, దేవాలయాలకు నూరు గజాల పరిధిలో పొగాకు ఉత్పత్తులను విక్రయాలు నిషేధించడమైనదని వాటిని అతిక్రమించిన వారికి శిక్ష తప్పదని జిల్లా పొగాకు నియంత్రణ సామాజిక కార్యకర్త త్రిలోక్ నాథ్ తెలిపారు. బుధవారం జాతీయ పొగాకు నియంత్రణ కార్యక్రమంలో భాగంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో కొత్తచెరువు పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో ఎన్‌ఫోర్స్‌మెంట్ డ్రైవ్ నిర్వహించారు. ఇందులో భాగంగా పొగాకు పదార్థాలు వాడకం నిషేధం మీద జిల్లా పొగాకు నియంత్రణ అధికారులు పోలీస్ శాఖ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జిల్లాలో ఉన్న ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రభుత్వ కార్యాలయాలు చుట్టుపక్కల పొగాకు సంబంధిత దుకాణాలు నిర్వహించరాదన్నారు. పొగాకు ఉత్పత్తుల చట్టం కోప్టా ఆక్ట్, 2003 ప్రకారం బహిరంగ ప్రదేశాల్లో ధూమపానం చేస్తే 200 రూపాయలు జరిమానా విధిస్తారని తెలిపారు. అంతేకాక 18 సంవత్సరాల లోపు పిల్లలకు సిగరెట్, పొగాకు ఉత్పత్తులు అమ్మ రాదని చెప్పారు. ఈ కార్యక్రమంలో పోలీసులు లోకేష్ రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

గ్యాస్ వినియోగంపై క్విజ్ పోటీలు

ప్రజాశక్తి - కొత్తచెరువు

విద్యార్థినికి బహుమతి అందజేస్తున్న దృశ్యం

పుట్టపర్తికి చెందిన ప్రశాంతి గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులు పి. రాజీవ్ దేవ్ ఆధ్వర్యంలో కొత్తచెరువు జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలోని 8,9,10 వ తరగతుల విద్యార్థులకు వీడియో రూపంగా గ్రూపుల వారిగా గ్యాస్ వినియోగం పై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేసి క్విజ్ పోటీలను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రతి విద్యార్థి వారి ఇళ్లల్లో తల్లిదండ్రులకు గ్యాస్ వినియోగం ఎలా నిర్వహించుకోవాలన్న దానిపై వీడియోల రూపంగా అవగాహన కల్పించారు. అనంతరం ఈ విషయంపై విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించి సరైన సమాధానం చెప్పిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నాయుడు, ఇర్షాద్ వలి, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌పిసిఐ అనుసంధానం తప్పనిసరి

ప్రజాశక్తి-హిందూపురం

ప్రభుత్వ పథకాల డబ్బులు బ్యాంకులో లబ్దిదారుల ఖాతాలో జమ కావాలంటే ప్రతి ఒక్కరూ బ్యాంకు ఖాతాకు ఎన్‌పిసిఐ లింక్ చేసుకోవాలని ఎంపిడిఒ సరస్వతి కోరారు. ఈ మేరకు ఆమె బుధవారం తన చాంబర్ లో మాట్లాడుతు మండల వ్యాప్తంగా 14 గ్రామ పంచాయతీలలో ఉన్న ప్రజలందరు తమ బ్యాంకు ఖాతాకు ఎన్‌పిసిఐ లింక్ చేసుకోవాలన్నారు.

నేరాలు ఘోరాలు

ఇసుక టిప్పర్లు పట్టివేత

ప్రజాశక్తి - బత్తలపల్లి

చిత్రావతి నది నుండి అక్రమంగా ఇసుక తరలిస్తున్న మూడు టిప్పర్లను స్వాధీనం చేసుకున్నట్లు బత్తలపల్లి పోలీసులు తెలిపారు. బుధవారం చిత్రావతి నది నుండి గరిశనపల్లి, ఓబులాపురం వద్ద వేరువేరుగా మూడు టిప్పర్లలో అక్రమంగా ఇసుక తరలిస్తున్నట్లు ధర్మవరం రూరల్ సీఐ ప్రభాకర్, ఎస్ఐ సోమశేఖర్ కు సమాచారం రావడంతో పోలీస్ సిబ్బంది దాడులు నిర్వహించారు. గుమ్మళ్లకుంట క్రాస్ వద్ద అనంతపురం టౌన్‌కు చెందిన రెండు టిప్పర్లు,వేల్పుమడుగు క్రాస్ వద్ద అనంతసాగరం గ్రామానికి చెందిన ఒక టిప్పర్ ను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. అక్రమంగా ఇసుక తరలిస్తున్న వారిపై కేసు నమోదు చేసి కోర్టులో హాజరుపర్చినట్లు ఎస్ఐ చెప్పారు.

ముదిగుబ్బ : ఎలాంటి అనుమతులు లేకుండా నల్లమాడ మండలానికి ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్‌ను పట్టణ శివారులో బుధవారం సీజ్ చేసి పోలీసులకు అప్పగించినట్లు తహశీల్దార్ నారాయణస్వామి తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు స్థానిక ప్రజలు ఉచితంగా ఇసుకను తరలించుకునే వీలు ఉందని, ఇతర ప్రాంతాలకు ఎటువంటి అనుమతులు లేకుండా తరలించడం నేరమని అన్నారు, పట్టణ శివారులో జాతీయ రహదారి పై వెళుతున్న ఇసుక ట్రాక్టర్ ను తనిఖీ చేయగా వారి వద్ద ఇసుక రవాణాకు అవసరమైన ఎటువంటి అనుమతి పత్రాలు లేకపోవడంతో ఇసుక ట్రాక్టర్‌ను సీజ్ చేసినట్లు ఆయన తెలిపారు.

మద్యం విక్రేతలు అరెస్టు

ప్రజాశక్తి-హిందూపురం

హిందూపురం ప్రొహిబిషన్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో బుధవారం విస్తృత దాడులు నిర్వహించినట్లు స్థానిక ఎక్సైజ్ సిఐ లక్ష్మీ దుర్గయ్య తెలిపారు. ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని హిందూపురం, లేపాక్షి మండలాల పరిధిలో దాడులు నిర్వహించి కర్నాటక మద్యం విక్రయిస్తున్న ఇద్దరిని అరెస్టు చేయడంతో పాటు 171 మద్యం ప్యాకెట్లు, ఒక ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకున్నామన్నారు. లేపాక్షి మండలం హంద్రీనీవా కాల్వ వద్ద గొంగటిపల్లికి చెందిన భాస్కర్ రెడ్డి అనే వ్యక్తి నుండి 48 హైవార్డ్స్ విస్కీ ప్యాకెట్లు, ఒక ద్విచక్ర వాహనం స్వాధీనం చేసుకున్నామన్నారు. అలాగే హిందూపురం రూరల్ మండలం కొటిపికి చెందిన రామకృష్ణప్ప అనే వ్యక్తి నుండి 123 హైవార్డ్స్ మద్యం ప్యాకెట్లు స్వాధీనం చేసుకున్నామన్నారు. ఈ దాడుల్లో ఎస్ఐలు పృథ్వీరాజ్, ఫరూక్, హెడ్ కానిస్టేబుళ్లు నరసింహ, రమణ, సతీష్ , వెంకటేశ్వర్లు, కానిస్టేబుళ్లు ఆంజనేయులు, సురేష్,సుధాకరెడ్డి, శివ కుమార్, రవీంద్ర, కుమార్, రంగధామ, ఉస్మాన్, విశాలాక్షి తదితరులు పాల్గొన్నారు.

వన్యప్రాణిని వెంటాడిన నలుగురు అరెస్టు

ప్రజాశక్తి - కదిరి టౌన్

వన్య ప్రాణులను వెంటాడే నలుగురు వ్యక్తులను ఫారెస్ట్ అధికారులు అరెస్టు చేసి వారి నుంచి అటవీ ప్రాణి ఆలువను స్వాధీనం చేసుకున్నారు. బుధవారం కదిరి పట్టణం కుటాగుళ్ళ క్రాస్ వద్ద ఆలువను తీసుకెళ్తున్న వారిని డిఆర్ఐ డైరెక్టరేట్ రెవిన్యూ ఇంటెలిజెన్స్ వర్గాలు గుర్తించి అటవీ అధికారులకు సమాచారం ఇచ్చారు. దీంతో అటవీ అధికారులు అక్కడికి చేరుకుని వన్యప్రాణులను వేటాడే నలుగురితో పాటు ఆలువను స్వాధీనం చేసుకున్నారు. అడవి జంతువులు వేటాడుతూ పట్టుబడిన వారిలో కర్నూలు జిల్లా పులిమిగుండ్ల కి చెందిన శంకర్ రెడ్డి, రాము, అన్నమయ్య జిల్లా మదనపల్లి కి చెందిన వెంకటయ్య, పుట్టపర్తి మండలంలోని అవలిగుండపాల్యం కి చెందిన కంబగిరి స్వామిని పుట్టపర్తి కోర్టులో హాజరు పరచగా నిందితులకు కోర్టు రిమాండ్ విధించినట్లు అటవీ అధికారులు తెలిపారు.

స్కూల్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులుగా కాడిశెట్టి శ్రీనివాసులు

ప్రజాశక్తి-పెనుకొండ

ఆంధ్రప్రదేశ్ స్కూల్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడిగా పెనుకొండ మండల ఉపాధ్యాయుడు కాడిశెట్టి శ్రీనివాసులు ఎన్నికయ్యారు. విజయవాడలో జరిగిన రాష్ట్ర స్థాయి సమావేశంలో ఈ ఎన్నిక జరిగింది. ఇరవై నాలుగేళ్ళ గా ఉపాధ్యాయ సంఘ నాయకుడిగా జిల్లా, రాష్ట్ర స్థాయిలో వివిధ హోదాల్లో కాడిశెట్టి శ్రీనివాసులు పని చేశారు. అలాగే రొద్దం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడు యంవి.కృష్ణారెడ్డి రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. వీరి ఎంపిక పట్ల పెనుకొండ డివిజన్ ఉపాధ్యాయులు యన్.శ్రీనివాసులు, కిష్టప్ప, నాగశేఖర్, విజయకుమార్ నాయక్, డి.శ్రీనివాసులు తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

వాటర్‌ప్లాంట్ ఏర్పాటుకు స్థలపరిశీలన

ప్రజాశక్తి- చిలమత్తూరు

మండల పరిధిలోని శెట్టిపల్లి గ్రామపంచాయతీ కమ్మయ్యగారిపల్లి గ్రామంలో వాటర్‌ప్లాంట్ ఏర్పాటు చేసేందుకు బుధవారం స్థల పరిశీలన చేశారు. టీడీపి మండల కన్వీనర్ రంగారెడ్డి, ఎంపీడీవో రమణమూర్తి, సీనియర్ నాయకులు అంజనప్ప తదితరులు స్థలపరిశీలన చేశారు. త్వరలోనే శుద్ధజల కేంద్రం పూర్తి చేస్తామని అన్నారు. ఎమ్మెల్యే బాలక్రిష్ణ ఆదేశాల మేరకు గ్రామస్తుల సౌకర్యార్థం శుద్ధజల కేంద్రం ఏర్పాటు చేస్తామని టిడిపి మండల కన్వీనర్ రంగారెడ్డి చెప్పారు.

ఎంపీకి సన్మానం

ప్రజాశక్తి - మడకశిర

హిందూపురం పార్లమెంట్ సభ్యులు బికె. పార్థసారధిని నియోజకవర్గ టిడిపి నాయకులు బుధవారం ఘనంగా సన్మానించారు. నియోజకవర్గానికి సమీపంలో ఉన్న కర్నాటక రాష్ట్రం సిరా తాలూకా తొగరగుంట అమ్మాజమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ఎంపీ పార్థసారధిని అమరాపురం మాజీ ఎంపీపీ మీనాక్షి రామిరెడ్డి సన్మానించారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ గణేష్, మాజీ ఎంపీపీ కృష్ణమూర్తి, మాజీ జడ్పిటిసి నరసింహమూర్తి, మాజీ కన్వీనర్ వీరకేతరాయ కుటుంబ సభ్యులు, టిడిపి యువ నాయకుడు శ్రీనివాస్, దయానంద, ఉపాధ్యాయుడు ఉమేష్ తదితరులు పాల్గొన్నారు.

బోధనేతర పనులు వద్దు...!

ప్రజాశక్తి - తనకల్లు

బోధనేతర పనులతో ఉపాధ్యాయుల విధులకు ఆటంకం కలిగించొద్దని ఎస్‌టియు నాయకులు డిమాండ్ చేశారు. మండల వ్యాప్తంగా ఉన్నత, ప్రాథమికోన్నత, ప్రాథమిక పాఠశాలలో బుధవారం ఎస్టియు సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆసంఘం జిల్లా అధ్యక్షుడు హరి ప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయులు బోధనేతర పనులతో సతమతమవుతూ బోధనకు దూరమవుతున్నారని తెలిపారు. మరోవైపు అపార్ ఐడీలు సృష్టించమని ఉపాధ్యాయులపై ఒత్తిడి తీసుకురావడం సరికాదని తెలిపారు. అలాగే కేజీబీవీ ఉపాధ్యాయులకు ఎంటిఎస్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు వెంకటేశ్వర్లు, లక్ష్మీప్రసాద్, శ్రీనివాసులు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

రెవెన్యూ గ్రామ సభలు

ప్రజాశక్తి - బత్తలపల్లి

రెవెన్యూ గ్రామాలలో నిర్వహిస్తున్న గ్రామసభలలో గ్రామ సమస్యలు, వ్యక్తిగత సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవాలని తహశీల్దార్ స్వర్ణలత పేర్కొన్నారు. బుధవారం మండలంలోని దంపెట్ల రెవెన్యూ గ్రామంలో సర్పంచి చల్లా కరుణాకరనాయుడు అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ స్వర్ణలత మాట్లాడుతూ ముఖ్యంగా గ్రామాలలో భూసమస్యలు ఎక్కువగా తలెత్తుతున్నాయని వాటి పరిష్కారం కొరకు అన్నదమ్ములు, భాగస్వాములు, ప్రక్క ప్రక్కన పొలాల వారు సామరస్య పూర్వకంగా భూములకు సంబంధించిన ఆధారాలతో కలిసి అధికారుల వద్దకు వస్తే పరిష్కరించవచ్చునన్నారు. ప్రభుత్వ పాఠశాలలో బోరుబావిలో నీరు లేక ఇబ్బంది పడుతున్నారని, మరో బోరుబావిని త్రవ్వించాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు, గ్రామస్తులు గ్రామసభ దృష్టికి తీసుకువచ్చారు. ఈ కార్యక్రమంలో ఈవోఆర్డీ క్రిష్టప్ప, వ్యవసాయ అధికారి ఓబిరెడ్డి, సర్వేయర్ జోసెఫ్, వీఆర్వో నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించండి

ప్రజాశక్తి-హిందూపురం

ప్రభుత్వ పథకాలపై ఇప్పటికే గ్రామ స్థాయిలో ప్రజలకు సమగ్రంగా వివరించామని, తమతో పాటు మండల స్థాయిలో ఉన్న మండల ప్రాదేశిక మెంబర్లు, గ్రామ సర్పంచులు ప్రజలకు వివరించి, అర్హులు ఆ పథకాలను పొందే విధంగా చూడాలని మండల స్థాయి అధికారులు ప్రజా ప్రతినిధులను కోరారు. మండల సర్వసభ్య సమావేశం బుధవారం ఎంపీపీ రత్నమ్మ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో జెడ్ పి టి సి నాగభూషణ, ఎంపీడీవో సరస్వతితో పాటు మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.